# Inauguration of Placement Week Day-1

05.05.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆదివారం ప్లేస్‌మెంట్ సెల్ విభాగంలో ఒక వారం ప్లేస్‌మెంట్ డ్రైవ్, ప్లేస్‌మెంట్ వీక్ కార్యక్రమాన్ని ఉపకులపతి ఆచార్య యెడ్ల సుధాకర్ గారు ప్రారంభించి రసాయన శాస్త్ర విభాగపు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఏ పరిశ్రమలో మరియు ఏ ఆర్గనైజేషన్ విభాగంలోనైనా మంచి ప్రవర్తన కలిగి వారి వారి రంగాలలో బాగా రాణించి, విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ప్లేస్‌మెంట్ వీక్‌లో మొదటి రోజు ఆదివారం ఉదయం ల్యూటిక్స్ ఫార్మస్యూటికల్స్ హైదరాబాద్ పరిశ్రమ వారు వ్రాత పరీక్షను రసాయన విభాగపకు విద్యార్థులకు నిర్వహించి మరియు మౌఖిక పరీక్షలో 5 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అదేవిధంగా మధ్యాహ్నము గ్లాండ్ కెమికల్స్, బెంగళూరు వారు రసాయన శాస్త్ర విభాగపు ఎమ్.ఎస్సి రెండవ సంవత్సరం మరియు డిగ్రీ 3వ సంవత్సర విద్యార్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించి 17 మందిని ఎంపిక చేశారు. మిగతా పరిశ్రమలు రానున్న రోజులలో నిర్వహిస్తారు. కాబట్టి ఈ అవకాశాన్ని రసాయన శాస్త్ర విభాగపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విభాగాధిపతి డా.టి.శోభారాణి కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్శిటీ ఉపకులపతి ఆచార్య యెడ్ల సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య, ప్లేస్‌మెంట్ సెల్ ఛైర్మన్ ఆచార్య జి.ఎల్.నారాయణప్ప, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ డా.కేశవమూర్తి, ప్లేస్‌మెంట్ కమిటీ అధికారులుడా.వి.కిరణ్‌కుమార్, డా.బి.శ్రీనివాస్, డా.టి.శోభారాణి తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయంకు సంబంధించిన అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






Dravidian University
Srinivasavanam, Kuppam, Chitoor Dist. A.P
Placement Cell